లకు మాత్రం జీతాలు చెల్లించక తప్పదు. 3 సం॥ల పైబడ్డ పిల్లలనందరిని 'కిండర్ గార్డన్' స్కూళ్ళకు పంపవలసిందే. పాఠశాలల్లోనే పిల్లలందరికి 4 సార్లు భోజనం, పాలు, గుడ్డలు ప్రభుత్వమే యిస్తుంది. గాని సెకండరీ విద్యకు వచ్చేవరకు పైన జెప్పిన విధంగా తమతమ పిల్లలకు జీతాలు యిచ్చుకోవలసినదే. ఈ పిల్లలను వారానికి రెండుపర్యాయాలు మాత్రమే తమ తల్లిదండ్రులను చూడనిస్తారు. 3-10 సం॥వరకు పిల్లలకు తల్లిదండ్రులకు ఎక్కువ సంబంధముండదని తేలిపోతున్నది. దీనివల్ల సహజ సంబంధాలు తల్లిదండ్రులు, పిల్లలమధ్య వుంటవని అనటానికి వీలుకలుగదు.

నాలుగు పేజీలకు మించి వార్తాపత్రికలుండవు. రష్యాలో జరిగే ఆర్థిక, రాజకీయ, సాంఘిక సమస్యలను చర్చించటంగాని, ప్రస్తావనగాని వుండదు. అగ్నిప్రమాదాలు, ఆకస్మిక మరణాలు, వరదలు, క్షామాలగురించి ఎక్కడా వార్తలు వినిపించవు. విదేశ రాయబారవర్గాల పర్యటనలు, రష్యన్ దేశాన్ని గురించి వారు చెప్పే పొగడ్తలు, సినిమాలు, క్రీడాకలాపాలు గురించి వార్తలు నింపుతారు. సాధారణ ప్రజలు చదివితే చెడిపోరనుకుండే ప్రపంచవార్తలను ప్రకటిస్తారు. తమ దేశంలో జరిగే విషయాలు తెలియనివారు ప్రపంచ పరిస్థితులను అవగాహనచేసుకోనటం దుర్లభం. ఇది అజ్ఞానమో, సుజ్ఞానమో బోధపడదు మనకు.

ఆ దేశంలో అమలులోవున్న న్యాయచట్టాలు ప్రొసీజర్, జైళ్ళలో నేరస్తుల స్థితిగతులు తెలుసుకుందామంటే, శ్రీరామ్ సింగ్ వర్మగారి ట్రేడ్ యూనియన్ రాయబారవర్గానికి రష్యన్ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది.

ఈ రెండు జాడ్యాలు అక్కడ లేవనటానికి వీలులేదు. మన రాయబారవర్గ సభ్యుల జేబుల్లోని కలాలు, ఖరాసా పెద్దమనుష్యులు వుంటారనుకొనే స్థలాల్లోనే జేబుల్లోంచి మాయమయినయి. గవర్నమెంటు బస్సులలో పనిచేసే డ్రైవర్లు పెట్రోల్ మిగుల్చుకొని ఇతర ప్రభుత్వశాఖల్లోని పెద్ద వుద్యోగస్థులకు బ్లాక్ మార్కెట్లో అమ్మడం జరుగుతున్నది.

మాస్కో తదితర వీధులలో గాడిదలనే వాహనాలుగా జేసుకొని వూరేగేవారినుంచి, స్వంత కార్లలో విహారంజేసేవారివరకూ అందరూ కనుపిస్తారు. అందువల్ల తరతమ భేదాలు ఉన్నవని అంగీకరించక తప్పదు.

కథానిక

# పితృ వాత్సల్యం

'విజయ-రాఘవ'

వీధిలో మార్మోగుతున్నై ఎన్నెన్నో టపాసులు. రంగు రంగుల వెలుగులతో అమరలోక సౌందర్యాన్ని మరపింప జేస్తున్నై రజువత్తులు, చిచ్చుబుడ్లూ. నరసయ్య ఒక్కడే ఇంట్లో చీకట్లో కూర్చున్నాడు. వాకిట్లో కమతగాళ్ళు బాణాసంచాల కోసం కూర్చునారు. నరసయ్య కొడుకు రాఘవులు బుట్టతో టపాకాయలు తీసుకవచ్చి పాలేళ్ళందరకూ పంచిపెట్టి తాటాకు బుట్ట దులిపి అవతల పారేశాడు. 'చిన్నచూపు చూచారు దొరగారు.' అన్నట్లు కమతగాళ్ళంతా రాఘవులి వేపు చూచి, క్షణకాలం నిల్చుని, నిష్క్రమించారు.

ఒకవంక తోటా లడాయి జోరుగా సాగుతోంది. పిల్లలు, యువకులు ఘొల్లుమని 'కేరింతలు' కొడుతూ, తోటాలతో కొట్టుకుంటూ ఉంటే, మధ్యమధ్య కొంటె వెధవలు లడాయిలోని వీరుల్ని దడిపించడానికి తాటాకు టపాకాయలు కాల్చి వారిమధ్య పడేస్తున్నారు. పెద్దలు భయాన్ని నటిస్తూ పిల్లలకు ఆనందం కలిగించడం కోసం తమాషాగా గావు కేకలు పెడుతున్నారు.

రాఘవులు చీకట్లలమిన ఇంట్లోకి వస్తూనే 'అయ్యా...' అని పిలిచాడు. పరధ్యానంలో ఉన్న నరసయ్యకీ పిలుపు వినబడలేదు. అన్నం

రుక్మిణి కాపరానికి వెళ్ళిపోయిన తర్వాత యింట్లో వంటా పెట్టూ రాఘవులే. ఆడదిక్కు లేక అలుకూ ముగ్గూ లేక యిల్లు కళావిహీనమై పోయింది. రాఘవులికి తొందరగా పెళ్ళిచేస్తేనే గాని మళ్ళా యింటికి శోభరాదు. తనకు స్థిమితం అప్పుడుగాని రాదని నిశ్చయించుకున్నాడు. కాని అంత తేలిగ్గా సంబంధాలు నచ్చడంలేదు.

పండుగ పదిరోజులుందనగానే ఏ మూల చూచినా మందుగుండు సామాను కాల్చడం మొదలు పెట్టేరు ఊళ్ళో అందరూ. కూతుళ్ళను అల్లుళ్ళనీ పండగకు రావలసిందిగా వ్రాశాడు నరసయ్య. మొదటి రోజున రుక్మిణి భర్త తనకు సెలవు లేదని, మరొకప్పుడు సెలవు దొరకగానే రుక్మిణిని తీసుకు వస్తానని, అన్యధా భావించక క్షమించవలసిందనీ వ్రాశాడు. నరసయ్య జాబు చూచి నీరయిపోయాడు. రెండవరోజున పెద్దల్లుని దగ్గరనుంచి జాబు వచ్చింది. "మా పెద్దమ్మాయిని అల్లుడిని దీపావళికి ఇక్కడికి తీసుకువస్తున్నాను. అమ్మాయికి పురుడొచ్చేరోజులు కూడాను. కనుక ఇప్పుడు అక్కడకు వచ్చే అవకాశం లేదు. సౌభాగ్యవతి మా మరదలు కలకత్తాలో క్షేమంగా ఉందని తలుస్తాము. రుక్మిణి పండుగకువచ్చి వెళ్ళేటప్పుడు ఒకసారి ఇక్కడికి వచ్చి వెళ్ళవలసిందిగా మీ అమ్మాయి వ్రాయమన్నది. ఒకవేళ మరదలు కూడా రాకపోతే మీరూ, రాఘవులూ పండుగకు ఇక్కడకు రావలసిందిగా మరీమరీ వ్రాయమంటోంది." అని వ్రాశాడు.

ఈసారి నరసయ్యకు అన్యాయంగా అసూయ పుట్టిందనే చెప్పాలి. అయితే ఆ అసూయ అత్యధిక ప్రేమానురాగోదంవల్ల జనించింది. పెద్ద మనుమరాలు పండుగకి-పురిటికి-పుట్టింటికి వస్తోంది. ఒకవంక విచారం మరోవంక సంతోషం సతమతమై పోయాడు. ఆ ఆందోళనకుతోడు మందు సామానులు చేసే వికటాట్టహాసాలు తోడయినవి.

నరసయ్యకు ఏమీ తోచక, చివరికి పిల్లలిద్దరికీ, అల్లుళ్లకూ క్రొత్తబట్టలు కొని దీపావళి కానుకలని పోస్టుద్వారా పంపేడు.

ఆ సంవత్సరమే రాఘవులికి తగిన సంబంధం చూచి బంధుమిత్రుల నందరినీ పిలిచి ఘనంగా వివాహం చేశాడు. పెళ్ళి కార్యమూ ఒకసారే చేసి అమ్మాయిని కాపరానికి తీసుకువచ్చాడు. కూతుళ్ళూ, అల్లుళ్ళూ, మనుమలూ మనుమరాండ్రూ—కొత్తకోడలూ, ఇల్లంతా పిల్లాపాపలతో కళకళ లాడిపోతోంది. ఆ పదిరోజులూ నరసయ్య మరో ప్రపంచంలో సుందర స్వప్నాలు చూచాడు. తరువాత ఎక్కడివారక్కడ గుప్ చిప్ గా వెళ్ళిపోయారు. తనూ, కొడుకూ, కోడలూ—వీరు ముగ్గురే రాజభవనంలా ఉన్న ఆ సౌధానికి దీపపు స్తంభాలు. యీ మూలమనిషి ఉంటే ఆమూల మెదిలే దిక్కుండదు. నరసయ్యకు వాన కురిసి వెలిసి నట్లనిపించింది.

తరువాత చప్పచప్పగా రెండేళ్ళు గడిచిపోయినై. పెద్ద పండుగలన్నిటికీ కొడుకు అత్తవారింటికి కోడలు పుట్టింటికీ వెళ్లేవారు. తను ఎక్కడికి వెడతాడు? పూర్వం రాఘవులన్నా తోడున్నాడు. ఇప్పుడు? తానొకడే పంజరంలో చిలుకలా ఉన్నాడు.

రుక్మిణి పురిటికి పుట్టింటికి వచ్చింది. కోడలు పురిటికి వెళ్ళాలి. నరసయ్యకిది నచ్చలేదు. మళ్లా అందరినీ ఇంటిదగ్గరే ఉండాలని కోరుకున్నాడు. కోడలు ఇక్కడే పురుడుపోసుకుంటుందని వియ్యంకుడికి వ్రాశాడు.

రాఘవులికి కొడుకు పుట్టేడు. నరసయ్య, రుక్మిణీల ఆనందానికి మేరలేకపోయింది. వారంతా కలకలలాడుతూ మూడు నెలలు గడిపేరు. మరుసటి నెలలో రుక్మిణికి చిలకతల్లి పుట్టింది. నరసయ్య మనుమడి నెత్తుకొని చావిడిలో వ్రేలాడుతున్న లాంతరు దగ్గరకు తీసుకువెళ్ళి ముద్దాడుతుంటే చిలిపివెధవ ముడుతలుపడ్డ తాతగారి ముఖాన మూగిన తెల్లని వెంట్రుకలను వింతవింతగా పుడుకుతూ నవ్వేడు. నరసయ్య మనుమడిని బ్రతిమాలుకున్నాడు. 'నాయనా వదలారా, నేను ముసలి వెధవని పీకకురా, చచ్చిపోతారా,' అంటూ వేడుకున్నకొద్దీ తుంటరి వేడుకగా మరీ పీకడం రక్కడం మొదలుపెట్టేడు. సమీపంలో మంచంమీద పడుకుని రుక్మిణి ముసలితండ్రి తండ్రి సరదాపడటం చూచి నవ్వుకున్నది. 'అగవోయ్, నన్నేం ఏడిపిస్తావ్, నీకు వెళ్ళాం పుట్టిందిలే...ముక్కుతాడు పోస్తుంది' అని రుక్మిణివంక చూచి నవ్వేడు నరసయ్య.

★

తిందాంలే అయ్యా... అని మళ్ళీ పిలిచాడు రాఘవులు. ఆ పిలుపుతో పాటు వీధిలో 'ఢాం' మని పేలింది. ఉలిక్కిపడి లేచాడు నరసయ్య.

'అన్నం తిందాంలే అయ్యా'

"ఆఁ, వస్తున్నా పెట్టు." నరసయ్య ఏదో సహించక, పండుగ పూట వస్తుందలేక, ఏవో నాలుగు మెతుకులు మజ్జిగతో సంజీ వెళ్ళిపోయాడు. రాఘవులు అంటువని చూచుకొని చావిట్లోకి వచ్చి "ఏమయ్యా, ఇవాళిట్టా ఉన్నావ్? ఒంట్లో బాగుండలేదా?" అని అడిగాడు. దీపపు బుడ్డి యిచ్చే గ్రుడ్డివెలుగులో నరసయ్య కళ్ళలో కదిలే కన్నీటి బిందువులు తారకల్లా మెరిసినై. "బాగానే ఉంది నాయనా... కాని—"

'ఏమయ్యా...?'

"ఇల్లు చూచావా ఎంత బావురు మంటోందో- ఇంటింటా దీపాల వెలుగుతో, ఆనందం వెలిగి వెల్లువలౌతుంటే మనింట్లో పండుగిట్లా మండి మసిఅయి పోతాంది." గాద్గదిక స్వరంతో చెప్పాడు నరసయ్య. తండ్రిబాధ ఏమిటో తెలుసుకున్నాడు రాఘవులు.

'ఊరుకో అయ్యా, ఎప్పుడూ మనింట్లో ఎట్టా వుంటారు' అని సానుభూతి సూచకంగా సమాధానం చెబుతూ ఊరట కలిగిద్దామనుకున్నాడు.

నరసయ్యకు పెద్దకూతురు లక్ష్మమ్మ. తరువాత రాఘవులు, రుక్మిణి పుట్టేరు. లక్ష్మమ్మను రెండెరకల భూవసతి గల అయ్యచేతిలో పెట్టాడు. ఆమె కాపరానికి వెళ్ళిపోయింది. ఒక యిల్లు నాలుగిళ్ళ పెట్టు చేసింది. ఆమె కడుపు తామరతంపరగా పండింది. ఇప్పుడు ఆమె అల్లుడిని చూచింది. రేపో ఎల్లుండో మనుమడినో మనుమరాలినో చూచి అమ్మమ్మ కాబోతుంది.

రుక్మిణి కొంచెం ఎదిగిరాగానే నరసయ్యకు భార్య పోవడం జరిగింది. అప్పట్నుంచీ చిన్నపిల్లయినా ఇంట్లో మంచీ చెడూ చూస్తూ ఆ యింటి కామే ఆడదిక్కుగా మసలుతోంది. పెండ్లికి ఎదిగి వచ్చిన చెల్లెలుండగా తాను పెండ్లి చేసుకో కూడదు అనుకున్నాడు రాఘవులు. నరసయ్యకు మాత్రం నానాటికి ముసలితనం ముంచు కురుస్తోంది. తన తండ్రికి ఎప్పుడు ఏంకావాలో తెలుసుకొని సమయానుకూలంగా పరిచర్యలు చేస్తూ ఆయన ప్రేమానురాగములకు, ఆదరముకు పాత్రురాలయింది. ఇంట్లో పిల్లలకు ఏకాస్త సుస్తీ చేసినా నరసయ్యకు కాలుచేతులాడేవికావు. ఆ మాతృహీనులను అమితగారాబంగా చూచేవాడు. అందులోనూ రుక్మిణి కడసారి ఆడపిల్ల కావడం వల్ల ఆమెమీద నరసయ్యకు వల్లమాలిన వాత్సల్యం. రుక్మిణి చిన్నదే అయినా ఒక యిల్లాలు గృహ నిర్వహణ భారం వహించినట్లు ప్రవర్తించేది. పని పాటలవారు గుప్పెడు పెసలు ఎత్తుకుపోవాలన్నా రుక్మిణిని చూచి భయపడేవారు.

తండ్రీకూతుళ్ళ సంబంధం తీరిపోయింది. తన చేతులోంచి రుక్మిణి జారిపోయింది. అల్లారు ముద్దుగా, ప్రాణంకంటె మిన్నగా, వెండికొండలాగా కంటికి కనుపాపలా సాకుతున్న రుక్మిణి మరో అయ్య స్వాధీనమై పోయింది. రుక్మిణిని కాపరానికి పంపేనాడు నరసయ్య ఎంత విలపించాడో... తన శోకాన్ని లోలోపలనే ఘనీభవింప జేసుకుని స్టేషనుదాకా వెళ్ళి ఆమాటా యీమాటా చెప్పి కూతురిని ఊరడించి తీరా రైలు కూనేసరికి బావురుమని ఏడ్చాడు నరసయ్య.

రుక్మిణిని చదువుకున్న సంస్కారికిచ్చి చేశాడు. కాని ఇలా ఔతుందని అతనికెలా తెలుసు. తెలిస్తే ససేమిరా ఆ సంబంధం చేసేవాడే కాదు. పెళ్ళి అయిన తర్వాత అతనికి నాగాదిళంలో ఉద్యోగమైంది. రుక్మిణి భర్తతో సహా కలకత్తా రేవుపట్టణానికి వెళ్ళిపోయింది. ఎక్కడి నరసయ్య, ఎక్కడి రుక్మిణి, ఎక్కడి పాలెం, ఎక్కడి కలకత్తా పట్టణం. ఆమె కలకత్తా వెళ్ళిపోయింతర్వాత తరచు ఉత్తరాలు వ్రాస్తూ వుండేది. అందులోనూ ముఖ్యంగా ఇంటిదగ్గర ఆవు సంగతి, దొడ్లో తులసికోట సంగతి, తండ్రి ఆరోగ్యమును గురించి మరీ మరీ వ్రాయమనేది.

ఆమె పెద్దగా చదువుకున్నది కాదు, వచ్చీరాని భాషతో ఉత్తరాలు వ్రాసేది. అక్కడ తను చూచిన వింతలు, విశేషాలు వ్రాస్తుంది. వారి దాంపత్య జీవితము ఎంత సుఖమయముగా గడచిపోతోందో వ్రాస్తుంది. ఒకసారి తండ్రిని కలకత్తా రావలసిందిగా కోరింది. ఉత్తరం వచ్చినప్పుడల్లా నరసయ్య బహుముచ్చట పడేవాడు. అంతలోనే గతంలోని మధురిమలు, ఆమె చేసిన సపర్యలు స్మృతిపథాన మెరిసేవి. అతను బాధపడేవాడు.